www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## కేసీఆర్ పాలనలోనే ముస్లింలకు అభివృద్ధి ఫలాలు : రవీందర్ యాదవ్



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 135 | ఆదివారం | 30 - 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

# మయన్మార్‌కు భారత్ ఆపన్న హస్తం

**- మొదలైన ఆపరేషన్ బ్రహ్మ - 15 టన్నుల రిలీఫ్ మెటీరియల్‌ను మయన్మార్‌కు పంపించిన భారత ప్రభుత్వం**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : వరుస భూకంపాలతో మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలు అల్లాడుతున్నాయి. రిక్టార్ స్కేల్ మీద ఈ భూకంప తీవ్రత 7.7 పాయింట్స్‌గా నమోదయ్యింది. భూకంప ధాటికి మయన్మార్, థాయ్‌లాండ్ దేశాల్లో పెద్ద పెద్ద భవనాలు, చెట్లు కుప్పకూలాయి. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నారు. మరెంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఎక్కడ చూసిన కూలిపోయిన భవనాలు.. శిథిలాల కింద నుంచి వినిస్తున్న కాపాడండి అనే శబ్దాలు, శవాల గుట్టలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో కూడా భూ విలయం విధ్వంసం సృష్టించింది. ప్రభుత్వం, ఆర్మీ.. సహాయక చర్యల్లో బిజీగా ఉంది. ఇదిలా ఉండగా ప్రకృతి విపత్తులతో అల్లాడుతున్న మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ ముందుకు వచ్చింది. మయన్మార్‌కు ఆపన్న హస్తం అందించింది భూకంప ధాటికి చిగురుటాకులా వణుకుతున్న మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ ముందుకు వచ్చింది. మయన్మార్‌కు సాయం చేసేందుకు గాను ఆపరేషన్ బ్రహ్మ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా ఢిల్లీ నుంచి 15 టన్నుల రిలీఫ్ మెటీరియల్‌ను మయన్మార్‌కు పంపించింది భారత ప్రభుత్వం. వీటిల్లో దుప్పట్లు, ఆహార పదార్థాలు, హైజీన్ కిట్స్, టెంట్లు, స్లీపింగ్ బ్యాగులు, వాటర్ ప్యూరిఫైయర్స్, సోలార్ ల్యాంప్స్, జనరేటర్ సెట్లు వంటి కీలకమైన రోజువారీ అవసరాలతో కూడిన సహాయ




2



## నైఫిడోలో తాజా ప్రకంపనలు

తొలిఅడుగు, నైఫిడో: మయన్మార్ చిగురుటాకులా వణికిపోతోంది. మయన్మార్‌ను కుదిపేసిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య 1,002కి చేరుకోగా, క్షతగాత్రుల సంఖ్య 2,376కు చేరింది. తాజాగా శనివారం మధ్యాహ్నం 2.50 గంటలకు మరోసారి మయన్మార్ రాజధాని నైఫిడోలో భూప్రకంపనలు సంభవించాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదైనట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. శుక్రవారంనాడు ఇదే ప్రాంతంలో భూకంపతాకిడికి తీవ్ర నష్టం జరగగా, తాజా ప్రకంపకనల ప్రభావం ఏమేరకు ఉందనేది వెంటనే తెలియలేదు. మయన్మార్‌ను కేవలం 11 నిమిషాల వ్యవధిలో రెండు భూకంపాలు శుక్రవారంనాడు కుదిపేశాయి.

2

# హిందూ ముస్లింలు ఏకమై దేశాన్ని కాపాడాలి

- పదేళ్లు కొడంగల్‌కే సీఎం సీటు
- కొడంగల్ దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- భూములు కోల్పోయిన కుటుంబాలకు 2 ఉద్యోగాలు
- అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా
- బీసీలకు బీజేపీ వ్యతిరేకం
- కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన

తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కుర్చీ.. పదేళ్లపాటు కొడంగల్‌కే ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్లలో కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదుద్దుతానన్నారు. పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు ఎకరాకు రూ.20 లక్షలు, 150 గజాల ఇంటిస్థలంతోపాటు కుటుంబంలో ఇద్దరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే రూ.10 వేల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వచ్చే ఐదేళ్లలో మరో రూ.10 వేల కోట్ల పనులు చేపడతామని చెప్పారు. శనివారం తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం పర్యటించారు. సాయంత్రం కొడంగల్‌లోని శ్రీ మహాలక్ష్మీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక ముస్లింలకు సీఎం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం రాత్రి కొడంగల్‌లోని తన నివాసంలో నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో



2

## తుపాకీ కాల్పులతో ఉలిక్కిపడ్డ పాతబస్తీ



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్‌లో శనివారం(మార్చి 29) ఉదయం కాల్పులు కలకలం సృష్టించాయి. గుడి మల్కాపూర్ పరిధిలోని కింగ్స్ ప్యాలెస్‌లోని ఆనం మీర్జా ఎక్స్‌పోలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వివిధ రకాల

2

## తిరుపతిలో మరో దారుణం




తొలిఅడుగు, తిరుపతి: తిరుపతిలో మరో దారుణం జరిగింది. ఐదుమంది కుటుంబ సభ్యులు కిడ్నాప్‌నకు గురయ్యారు. శుక్రవారం సాయంత్రం జీవకోన ప్రాంతంలో ఉన్న రాజేష్ కుటుంబ సభ్యులను కొంతమంది దుండగులు కిడ్నాప్ చేశారు. రాజేష్ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి కోటి రూపాయలను దుండగులు డిమాండ్ చేశారు. చిత్తూరులో ఉన్న తమ బంధువుల దగ్గరికి వెళ్తే ఇస్తామని రాజేష్ చెప్పడంతో..వారిని దుండగులు తీసుకెళ్తుండగా ఐతే పల్లె వద్ద కారులో నుంచి బలవంతంగా రాజేష్ దూకేశాడు. తీవ్ర గాయాలతో పడి ఉన్న వ్యక్తిని చూసిన స్థానికులు 100 కు ఫోన్ చేశారు. పోలీసులకు సమాచారం తెలియడంతో ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. తమ కుటుంబంలోని సభ్యులను కిడ్నాప్ చేశారని.. తాను తప్పించుకున్నానని రాజేష్ తెలిపారు. తనకు నీరసంగా ఉందని.. తానేం మాట్లాడలేనని ఆస్పత్రికి తరలించాలని పోలీసులతో బాధితుడు అన్నాడు. గాయపడిన రాజేష్‌ను 108 వాహనంలో తిరుపతి రుయా హస్పిటల్‌కు చంద్రగిరి పోలీసులు తరలించారు. చికిత్స

2

## ప్రాణాలు కాపాడిన ఫోన్ లైట్

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ బారిన పడి అనేక మంది లక్షలకు లక్షలు

2



## సన్నబియ్యం పంపిణీపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

తొలిఅడుగు, హైదరాబాద్ : సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేపటి నుంచి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని

2



## పాస్టర్ ప్రవీణ్ హత్యపై డీఐజీ సంచలన విషయాలు

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటాం**

తొలిఅడుగు, రాజమండ్రి: పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ సంచలన విషయాలను బయటపెట్టారు. ఇవాళ(శనివారం) డీఐజీ కార్యాలయంలో ఈ కేసుకు సంబంధించిన పలు కీలక విషయాలను డీఐజీ అశోక్‌కుమార్ వెల్లడించారు. ఈనెల 24వ తేదీన పాస్టర్ ప్రవీణ్ ఉదయం 11గంటలకు హైదరాబాద్ నుంచి బయలు దేరారని తెలిపారు. విజయవాడలో ప్రవీణ్ నాలుగు గంటలు



2

## టౌన్‌లో తప్పిపోయిన బాలిక డ్రోన్‌తో యాక్షన్‌లోకి పోలీసులు



తొలిఅడుగు, అమరావతి : టెక్నాలజీని అందిపుచ్చు కోవడంలో పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు ముందు వరుసలో నిలుస్తున్నారు. భీమవరంలో తప్పిపోయిన ఓ ఏడేళ్ల బాలికను డ్రోన్ కెమరాను ఉపయోగించి గంట వ్యవధిలోనే పట్టుకున్నారు. చిన్నగొల్లపాలెంకు

2

## నైఫిడోలో తాజా ప్రకంపనలు

మొదటి పేజీ తరువాయి తొలి భూకంపం తీవ్రత 7.7గా, రెండో భూకంపం తీవ్రత 6.4గా నమోదైంది. దీంతో భారీ విధ్వంసం చేటుచేసుకుంది. పలు భవంతులు, వంతెనలు, చారిత్రక కట్టడాలు పేకమేడల్లా కుప్పకూలాయి. రోడ్లు, హైవేలు ఘోరంగా దెబ్బతిన్నాయి. 15 లక్షల మంది జనాభాతో మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన మాండలే ఈ భారీ విధ్వంసానికి కేంద్ర స్థానంగా నిలిచింది. తాజా సమాచారం ప్రకారం ఈ విలయంలో 1,0002 మంది ప్రాణాలు కోల్పోగా, 2,300 మందికి పైగా గాయపడినట్టు, శిథిలాలను తొలగిస్తుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారిక ప్రకటన వెలువడింది. అయితే ఈ సంఖ్య 10,000కు దాటవచ్చని యూఎస్‌జీఎస్ అంచనా వేస్తోంది. పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లో కూడా శుక్రవారం భూప్రకంపనలతో పలు ఇళ్లు, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలు కంపించిపోయాయి. సుమారు 9 మంది మృతి చెందినట్టు చెబుతున్నారు.

# మయన్మార్‌కు భారత్ ఆపన్న హస్తం



మొదటి పేజీ తరువాయి భారత్ ముందుకు వచ్చింది. మయన్మార్‌కు సాయం చేసేందుకు గాను ఆపరేషన్ బ్రహ్మ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా ఢిల్లీ నుంచి 15 టన్నుల రిలీఫ్ మెటిరియల్‌ను మయన్మార్‌కు పంపించింది భారత ప్రభుత్వం. వీటిల్లో దుప్పట్లు, ఆహార పదార్థాలు, హైజీన్ కిట్స్, టెంట్లు, స్లీపింగ్ బ్యాగులు, వాటర్ ప్యూరిఫైయర్స్, సోలార్ ల్యాంప్స్, జనరేటర్ సెట్లు వంటి కీలకమైన రోజువారీ అవసరాలతో కూడిన సహాయ సామగ్రి ఉంది. వీటిని మయన్మార్‌కు తరలించేందుకు ఐఏఎఫ్ సీ 130 జే విమానం బయలుదేరి వెళ్లినట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మయన్మార్‌లో 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా ఇప్పటి వరకు 1,000 మంది మరణించారని.. 2,376 మంది గాయపడ్డారని తాజాగా ప్రభుత్వం ప్రకటించింది. ఇదిలా ఉంటే.. మయన్మార్ మృతుల సంఖ్య 10,000 దాటవచ్చని అమెరికా ఏజెన్సీ అంచనా వేసింది. ఇప్పటికే మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. భూకంప తీవ్రతకు పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద భవనాలు నేలమట్టం అయ్యాయి. ఆ శిథిలాల కింద వేల మంది చిక్కుకోవడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మయన్మార్‌లోని నేపిడాలో వెయ్యి పడకల ఆస్పత్రి, మాండలే నగరంలో ఐకానిక్ వంతెనతో పాటుగా పలు ప్రాంతాల్లో ఉన్న ఎత్తైన ఆలయాలు, గోపురాలు భూకంప తీవ్రతకు కుప్పకూలాయి. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు ముమ్మరంగా

## పాస్టర్ ప్రవీణ్ హత్యపై డీఐజీ సంచలన విషయాలు

మొదటి పేజీ తరువాయి ఆగారని చెప్పారు. విజయవాడలో ఎవరిని కలిశారనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఫోరెన్సిక్, పెథాలజీకి అన్ని వివరాలు పంపించామని డీఐజీ అశోక్‌కుమార్ వెల్లడించారు. సీసీ కెమెరా ఫుటేజ్, పాస్టర్‌కు సంబంధించిన మొబైల్ డేటా సేకరిస్తున్నామని డీఐజీ అశోక్‌కుమార్ వివరించారు. రోడ్డుప్రమాదం జరిగిందా లేదా అనే అంశంపై రవాణా శాఖ అధికారులు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని డీఐజీ అశోక్‌కుమార్ హెచ్చరించారు. తహసీల్దార్ సమక్షంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై విచారణ చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ డీజీపీలు రెగ్యులర్‌గా ఈ కేసుపై చర్చిస్తున్నారని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి చౌటుప్పల్ టోల్ ప్లాజా వద్దకు మధ్యాహ్నం 1.30కు చేరుకున్నారని ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపారు. టోల్ ప్లాజాల వద్ద సీసీ ఫుటేజ్‌లను ఎస్పీ నరసింహ విడుదల చేశారు.

## టౌన్‌లో తప్పిపోయిన బాలిక డ్రోన్‌తో యాక్షన్‌లోకి పోలీసులు

చెందిన బొర్రా నాయనమ్మ అనే వృద్ధురాలు తన మనవడు, మనవరాలని తీసుకుని ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకోవడానికి భీమవరం హెడ్ పోస్టాఫీసు వద్దకు వెళ్లింది. అయితే పిల్లలను పక్కన కూర్చోపెట్టి తాను వాటర్ బాటిల్ కోసం వెళ్లి తిరిగి వచ్చేసరికి మనవరాలు దివ్య కనిపించకుండా పోయింది. దీంతో కంగారుపడిపోయిన వృద్ధురాలు చుట్టుపక్కల వెతికినా పాప ఆచూకి లభించలేదు. దీంతో భీమవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. వన్‌టౌన్ సీఐ నాగరాజు వెంటనే స్పందించి బృందాలుగా ఏర్పడి డ్రోన్ సహాయంతో వెతకడం ప్రారంభించారు. మావూళ్లమ్మ అమ్మవారి ఆలయం వీధిలో ఏడుస్తూ రోడ్డు పక్కన ఉన్న పాపను గుర్తించారు. వెంటనే బాలికను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి నాయనమ్మకు అప్పగించారు. సాంకేతికత సాయంతో నింగి నుంచి సైతం పోలీసులు విధులు నిర్వర్తించడాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ఇక నేరాలను అరికట్టే విధంగా డ్రోన్ల సాయంతో 'క్లౌడ్ పెట్రోలింగ్' చేస్తున్నారు ఏపీ పోలీసులు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న అనుమానం వచ్చిన ప్రాంతాలకు డ్రోన్లను పంపి నిందితులను పట్టుకుంటున్నారు.



## తుపాకీ కాల్పులతో ఉలిక్కిపడ్డ పాతబస్తీ

వ్యాపారులు భారీగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదారుల మధ్య చిన్నపాటి గొడవ కాల్పుల దాకా వెళ్లింది. ఘర్షణ తారాస్థాయికి చేరడంతో ఒక షాప్ కీపర్ గాలిలో కాల్పులు జరిపాడు. ఈ ఘటన జరగడంతో ఎక్స్‌పో చూడటానికి వచ్చిన సందర్శకులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. కాల్పులు జరగడంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం(మార్చి 29) ఉదయం 8 గంటల ప్రాంతంలో కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో రంజాన్ సందర్భంగా స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజున ఉదయం టాయ్స్ స్టాల్ ఫారుక్ అహ్మద్ అతని సోదరుడు సయ్యద్ హారున్ బొమ్మల షాపు నిర్వహిస్తున్నారు. వీరి పక్కనే దుబాయ్‌కు చెందిన తౌఫిక్ పెర్ఫ్యూమ్ షాప్ నిర్వహిస్తున్నాడు. అయితే ఒక పెర్ఫ్యూమ్ ఉచితంగా ఇవ్వాలని ఫరూక్ అహ్మద్ అడిగాడు. అందుకు తౌఫిక్ నిరాకరించాడు. దీంతో ఇద్దరి మధ్యలో తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. పెర్ఫ్యూమ్ అమ్మే వ్యక్తి టాపిక్ ఆర్గనైజర్ అయిన మీర్ హాసీబుద్దీన్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో బొమ్మల షాపు నిర్వహకులను పిలిచి హాసీబుద్దీన్ మందలించేందుకు ప్రయత్నించాడు. దీంతో మరోసారి వీరి మధ్య గొడవ జరగగా, ఇంతలో ఆర్గనైజర్ హాసబుద్దీన్ తన వద్ద ఉన్న పిస్టల్ తీసుకుని గాలిలోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## హిందూ ముస్లింలు ఏకమై దేశాన్ని కాపాడాలి

మొదటి పేజీ తరువాయి రేవంత్ మాట్లాడారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంటు సాక్షిగా బీఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా, మహాత్మాగాంధీని చంపిన వారిని ప్రోత్సహించేలా మాట్లాడడం దారుణమన్నారు. వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సమావేశాలు నిర్వహించి ఆయన స్ఫూర్తి చాటాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు.

**– కొడంగల్ ప్రజలిచ్చిన శక్తితోనే..**

కొడంగల్ ప్రాంత ప్రజలు ఇచ్చిన శక్తితోనే తాను ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీకి వస్తే కొడంగల్ వ్యక్తిగా తాను మాట్లాడితే మాట పడాల్సి వస్తుందనే మాజీ సీఎం కేసీఆర్ సభకు రావడం లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తరఫున అసెంబ్లీకి వచ్చిన వారికి ఓనమాలు కూడా రావని అన్నారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు ఉండాల్సిన అధికారం కొడంగల్‌కు రావడంతో కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. కొడంగల్‌ను ఎలాగైనా దెబ్బతీయాలనే లక్ష్యంతో రైతులను రెచ్చగొట్టి పరిశ్రమలను అడ్డుకునేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీఎం హోదాలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి తెలంగాణను కాపాడుకునే బాధ్యతను తాను తీసుకుంటానని, కొడంగల్ ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు. తనను లగచర్లకు వెళ్లాలంటూ అసెంబ్లీలో కేటీఆర్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని, త్వరలోనే లగచర్లలో సమావేశం నిర్వహించి రైతులతో మాట్లాడతానన్నారు. కొడంగల్ ప్రాంతంలో ఎకరా భూమి ధర కోటి రూపాయల వరకు పెరగడమే తన ఆకాంక్ష అని ప్రకటించారు.

## సన్నబియ్యం పంపిణీపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. ఇవాళ(శనివారం) మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సన్నబియ్యం పంపిణీ చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన సీతారామ ప్రాజెక్ట్ రైతాంగానికి సాగునీరు ఇచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. సాగర్ ఆయకట్టు స్థిరీకరణకు రాజీవ్ కెనాల్‌కు అడగ్గానే నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. భద్రాద్రి రామాలయం విస్తరణ పనులకు రూ.34 కోట్లు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. మైన్స్ ఇంజినీరింగ్ కాలేజ్‌ను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డికు ప్రతిపాదన చేశామని గుర్తుచేశారు. రెండు, మూడు రోజుల్లో యూనివర్సిటీ జీవో వస్తుందని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కేంద్రంతో సంప్రదింపులు జరిపామని అన్నారు. ఉగాది పర్వదినాన వేంసూరు మండలం కల్లూరు గూడెంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## తిరుపతిలో మరో దారుణం

పొందుతూ తమ అమ్మ భార్య పిల్లలను కాపాడాలని రాజేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న అలిపిరి పోలీసులు రంగంలోకి దిగి రాజేష్ కుటుంబ సభ్యులను వెతుకుతున్నారు.



## ప్రాణాలు కాపాడిన ఫోన్ లైట్

పోగొట్టుకుంటున్నారు. పీకల్లోతు అప్పుల్లో మునిగిపోయి ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. అయితే అతని సెల్ ఫోన్ లైట్ అతని ప్రాణాలను కాపాడింది. ఈ మేరకు బెట్టింగ్ యాప్స్‌లో డబ్బులు పెట్టేందుకు సిద్ధం అయ్యాడు. అప్పటివరకూ సంపాదించిన డబ్బులే కాకుండా స్నేహితుల వద్ద నుంచి సైతం లక్షల రూపాయలు తెచ్చి అందులో పెట్టేశాడు. బెట్టింగ్‌పై మోజుతో చివరికి ఉద్యోగాన్ని సైతం వదిలేసి దానిపైనే ఫోకస్ పెట్టాడు. కానీ, చివరికి అతనికి రూ.3లక్షల అప్పు మిగిలింది. ఇచ్చిన సొమ్ము తిరిగి చెల్లించాలంటూ స్నేహితులు ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో చేసేదేమీ లేక ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధం అయ్యాడు. చివరి సారిగా తన సోదరితో మాట్లాడాలని భావించి ఫోన్ చేశాడు. తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని, బెట్టింగ్ ఆడి రూ.3 లక్షలు అప్పు చేశానని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను రైలు పట్టాలపై పడుకున్నానని, మరికాసేపట్లో చనిపోతున్నట్లు చెప్పుకొచ్చాడు. అయితే అప్పులన్నీ చెల్లిస్తానని బలవన్మరణానికి పాల్పడవద్దంటూ అతని సోదరి నచ్చజెప్పే ప్రయత్నం చేసింది. అయినా సదరు యువకుడు చనిపోయేందుకే నిర్ణయించున్నట్లు చెప్పాడు. అయితే అదే సమయానికి సికింద్రాబాద్ స్టేషన్‌లో జీఆర్పీ కానిస్టేబుల్ సైదులు, ఆర్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ సురేశ్ విధుల్లో ఉన్నారు. వారికి దూరంగా పట్టాలపై సదరు యువకుడు మాట్లాడుతున్న సెల్ ఫోన్ లైట్ కనిపించింది. దీంతో ఏం జరుగుతుందో అర్థంకాని వారిద్దరూ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# రాశి ఫలితాలు



**మేషం :** వృత్తి ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి. నిరుద్యోగ ప్రయత్నాలు మందగిస్తాయి. ముఖ్యమైన పనులలో తొందరపాటు నిర్ణయాలు పనిచేయవు. కుటుంబ వాతావరణం గందరగోళంగా ఉంటుంది. భాగస్వామ్య వ్యాపారాలలో నూతన సమస్యలు కలుగుతాయి.

**వృషభం :** చేపట్టిన పనులలో అవాంతరాలు కలుగుతాయి. దీర్ఘకాలిక రుణాలు బాధిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఒడిదుడుకులు అధికమౌతాయి. ఉద్యోగ వాతావరణం నిరుత్సాహపరుస్తుంది. సన్నిహితుల నుండి కీలక సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

**మిధునం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సోదరులతో సఖ్యత కలుగుతుంది. ముఖ్యమైన వ్యవహారంలో ఆకస్మికంగా నిర్ణయాలు మార్చుకుంటారు. బంధుమిత్రులతో శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి.

**కర్కాటకం :** చేపట్టిన పనులలో శ్రమకు తగిన ఫలితం ఉండదు. ప్రయాణమున మార్గావరోధాలు కలుగుతాయి. చిన్ననాటి మిత్రులతో మాటపట్టింపులు ఉంటాయి. నూతన రుణాలు చేయవలసి వస్తుంది. వృత్తి ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి. స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి.

**సింహం :** బంధు మిత్రులతో విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. దూరపు బంధువుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. స్థిరాస్తి వృద్ధి కలుగుతుంది. ఉద్యోగాల్లో హోదాలు పెరుగుతాయి.

**కన్య :** కుటుంబ సభ్యుల ప్రవర్తన కొంత చికాకు కలిగిస్తుంది. చేపట్టిన పనులు సమయానికి పూర్తి కావు. దూర ప్రాంత బంధుమిత్రుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలు ఉండవు. ఆదాయం మార్గాలు గంధరగోళంగా ఉంటాయి. దైవ సేవా కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది.

**తుల :** జీవిత భాగస్వామితో దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. గృహమున సంతోషకర వాతావరణం ఉంటుంది. గృహమున కొన్ని విషయాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. మొండి బాకీలు వసూలవుతాయి. ఉద్యోగ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం :** ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నవి. చిన్ననాటి మిత్రులను కలుసుకుని పాత విషయాల గురించి చర్చిస్తారు. దీర్ఘకాలిక వివాదాలను పరిష్కరించుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

**ధనస్సు :** సన్నిహితుల నుండి ఋణ ఒత్తిడి పెరుగుతుంది. కుటుంబసభ్యులతో మాటపట్టింపులు ఉంటాయి. వ్యాపార సంబంధిత వ్యవహారాలలో ఆటంకాలు కలుగుతాయి. వృధా ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగ, వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. దైవ చింతన పెరుగుతుంది.

**మకరం :** ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. చేపట్టిన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. కుటుంబ సభ్యులతో వివాదాలు చికాకు కలిగిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ప్రతికూల వాతావరణం ఉంటుంది. ఉద్యోగాలలో నూతన సమస్యలు కలుగుతాయి.

**కుంభం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలిస్తాయి. నూతన వాహన యోగం ఉన్నది. సంతాన విద్యా విషయాలు సంతృప్తి కలిగిస్తాయి. ఆప్తుల నుండి శుభవార్తలు అందుతాయి. ఉద్యోగమున ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం :** శత్రువులకు సైతం సహాయ సహకారాలు అందిస్తారు. కుటుంబ సభ్యులతో శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో నూతన పెట్టుబడులు లభిస్తాయి. స్థిరాస్తి క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగములో సమస్యలు తొలగి అధికారుల ఆదరణ పెరుగుతుంది.

# కేసీఆర్ పాలనలోనే ముస్లింలకు అభివృద్ధి ఫలాలు : రవీందర్ యాదవ్

- రంజాన్ సందర్భంగా ముస్లింలకు తోఫా అందజేత
- కేటీఆర్ పిలుపు మేరకు ముస్లింలకు గిఫ్ట్ ఏ స్మైల్ తో కూడిన బ్యాగ్ లు
- శేరిలింగంపల్లిలోని స్థానికులకు నిత్యావసర సరుకులు పంపిణీ
- ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

తొలిఅడుగు, శేరిలింగంపల్లి : కేసీఆర్ హయంలోనే ముస్లీంలకు అభివృద్ధి ఫలాలు అందాయని బారాస శేరిలింగంపల్లి సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా ను అందజేశారు. అలాగే స్థానికులకు నిత్యావసర సరుకులు అందజేశారు. కేసీఆర్ హయంలోనే ముస్లిం సోదరులకు ప్రభుత్వ పథకాల్లో, పాలనలో పెద్ద పీఠ వేశారని గుర్తు చేశారు. అలాగే ప్రతీ ఏటా అధికారికంగా రంజాన్ తోఫాతో పాటు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి ఆత్మీయతను చాటారని గుర్తు చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తోఫాను అందజేశారు. శేరిలింగంపల్లిలోని స్థానిక ముస్లింలకు నిత్యావసర సరుకులను అందించిన రవీందర్ యాదవ్.. వారికి రంజాన్ శుభాకాంక్షలను తెలిపారు. భారాస వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ తో ముద్రించిన బ్యాగ్ తో పాటుగా నిత్యావసర సరుకులను అందజేసినట్లుగా వెల్లడించారు. కేటీఆర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. మనకు తోచిన విధంగా సహాయం చేద్దామని కోరారు. బ్యాగ్ లపై ప్లాస్టిక్ ను నిషేదిద్దాం అని పిలుపుతో పర్యావరణాన్ని కాపాడేందుక అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ ను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని వెల్లడించారు. భారాస పాలనలో ముస్లింలకు అండగా నిలిచారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్నారని చెప్పారు. కేసీఆర్ పాలనలో మైనార్టీలకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని విమర్శించారు. ముస్లింలే కాదు సబ్బండ వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. షాదీ ముబారక్ తో పేద ముస్లింల వివాహానికి పెద్దన్నలా కేసీఆర్ అండగా నిలిచారని గుర్తు చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారాసనే అధికారంలోకి రాబోతుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.






# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేది ఉపాధ్యాయులే : సింహాచలం

- గ్లోరియస్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవంలి

తొలిఅడుగు, బొల్లారం : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేది ఉపాధ్యాయులేనని గ్లోరియస్ పాఠశాల కరెస్పాండంట్ సింహాచలం పేర్కొన్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న గ్లోరియస్ పాఠశాలలో శుక్రవారం రాత్రి 12వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. సందేశంత్మకంగా నిర్వహించిన పలు కళారోపకాలు ప్రదర్శన అందరి దృష్టిని అకర్శించాయి. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. కన్నతల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలన్నారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రతిభకు మరింత పదును పెట్టాలన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమన్నారు. ఈ దశలో విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలతో ఆచరణాత్మకంగా ఉండాలన్నారు. రేపటి రోజుల్లో గొప్ప సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.

ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు వి. ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సింహాచలం మరియు ప్రిన్సిపాల్ పబిత్ర కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరెస్పాండంట్ లు కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి,ప్రభుకుమార్, కరుణసాగర్ రెడ్డి, శ్రీనివాస్, లోకానాదం,రాంబాబు,శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల ప్రతినిధులు మహిపాల్ రెడ్డి, హరిప్రియ, అబకస్ ట్రైనర్ స్నేహ, పాఠశాల ఉపాధ్యాయిలు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ ఓబీ కంపెనీ యాజమాన్యం పిలుపుకోసం ఎదురుచూపు

- జీతాల పెంపు కోసం కార్మికులు ఆవేదన్న
- ఈ సంవత్సరం ఎంత పెంచుతారో అని ఆశతో ఎదురుచూప్ను
- మార్చి నెల ముగుస్తున్న జీతాల పెంపు ఊసేలేద్ను



మణుగూరు, మార్చి 28 తొలిఅడుగు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలో సింగరేణి సంస్థలోని ప్రైవేట్ ఓబీ కంపెనీలు మహాలక్ష్మి మణుగూరు ఓసీ, దుర్గ ఓసీ2, ఓసీ4, కంపెనీలలో పని చేస్తున్నటువంటి కార్మికులతొ ప్రతి సంవత్సరం మార్చి నెలలో జీతాల పెంచడం గురించి యాజమాన్యం సమావేశం ఏర్పాటుచేసి జీతాల గురించి చర్చలు చేయడం జరుగుతుంది. ఫిబ్రవరి 21 తారీకున కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో కార్మికుల సమక్షంలో యాజమాన్యానికి జీతాల పెంపుదల విషయమై ఓసి2, ఓసి4 దుర్గా కంపెనీల యాజమాన్యానికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. మార్చి 3 తారీఖున కార్మికులను చర్చలకు యాజమాన్యం పిలవడం జరిగింది కానీ కార్మికులకు యాజమాన్యానికి జరిగిన చర్చలు విఫలం అవడంతొ మరల చర్చలకు పిలిచి చర్చిస్తామని కార్మికులతో చెప్పారు. మార్చి నెల ముగుస్తుంది అయినా ఇప్పటివరకు చర్చలకు పిలవకపోవడంతో రెండవసారి మార్చి 24వ తారీఖున రెండోసారి మరల యాజమాన్యానికి మెమోరాండం ఇచ్చి యాజమాన్యం ఎప్పుడు చర్చలకు పిలుస్తారో జీతాలు ఎంత పెంచుతారో అని ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ సంవత్సరం 2500 నుంచి 3000 వరకు పెంచే విధంగా పోరాడుతామని సిద్ధంగా ఉన్నారు. గనుల్లో ఎలాంటి ప్రమాదాలను లెక్కచేయకుండా ఎండ అనక వాన అనక చలి అనక చెమటోడ్చి కష్టపడితే దానికి తగ్గ ప్రతిఫలం అందడం లేదు చివరికి వారు ఇచ్చిన అంత వేతనం తీసుకోవాల్సి వస్తుంది కోల్ ఇండియా రూల్స్ ప్రకారం ఒకలా వేతనం ఉంటే ఈ కంపెనీలో మరోలా వేతనాలు ఇస్తున్నారు ఇటు సింగరేణి యాజమాన్యం గాని లేబర్ కమిషనర్ కానీ ఈ కంపెనీల వైపు ఎటువంటి దృష్టి పెట్టడం లేదు. ఈ చర్చల్లో కార్మికులకు అనుకూలంగా యాజమాన్యం నిర్ణయం తీసుకోకపోతే సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని కార్మికులు చర్చించుకుంటున్నారు. సమ్మెకు సంబంధించి పూర్తి బాధ్యత ప్రైవేటు ఓబి కంపెనీ యాజమాన్యమే తీసుకోవాలని మెమోరాండం ద్వారా తెలిపాము అంటున్నారు. కంపెనీలొ కార్మికులకి చాలా సమస్యలు ఉన్నాయని ఈ చర్చల అనంతరం వాటిపై దృష్టిపెడతామని దృఢ సంకల్పంతో ఉన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో ప్రధాని మోదీ ఫోటో



తొలిఅడుగు, సిద్దిపేట, మార్చి 29 : బీజేపీ అధ్యక్షులు బైరి శంకర్ ఆదేశాలమేరకు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయంలో ప్రధాని మోదీ ఫోటో పెట్టడం జరిగింది భారతీయ జనతా పార్టీ సిద్దిపేట్ జిల్లా అధ్యక్షులు బైరిశంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ములుగు మండల భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు ఈరోజు భారతమాత ముద్దుబిడ్డ భారత ప్రధాని నరేంద్ర మోడీజీలి లియొక్క చిత్రపటం రెవెన్యూ ఆఫీస్-ఎమ్మార్వో- ,,ఎంపీడీవో- ఆఫీస్, గ్రామ పంచాయితీలలో ప్రధాని నరేంద్రమోడీజీ ఫోటో కచ్చితంగా పెట్టాల్సిందే అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మన్నె శ్రీనివాస్ ముదిరాజ్, మనోరాబాద్ మండల ఇన్చార్జ్ మాజీ మండల అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట భాగ్యలక్ష్మి, మజీ ఓబీసీ మోర్చా కార్యదర్శి తలారి లక్ష్మణ్ ముదిరాజ్, చింతల అరుణ్ రెడ్డి , ఆరే శ్రీకాంత్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు దుర్గం మహేష్ గౌడ్, పులబోయిన బాబు, కొండు నర్సింలు, యువ మోర్చ అధ్యక్షుడు కృష్ణ కుమార్ యాదవ్, గుర్రాల కరుణాకర్ ముదిరాజ్, గంగాల బోయిన శ్రీకాంత్,కొల్తూరు శ్రీనివాస్ ముదిరాజ్, తొత్తురి వినోద్ కుమార్ ముదిరాజ్ ఇతరులు పాల్గొన్నారు..

# అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

తొలి అడుగు - మార్చి 29 : సెంట్ మేరీ విద్యానికేతన్ హై స్కూల్ ప్రజ్ఞాపూర్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్ మరియు తదితర అంశాల గురించి మరియు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, నార్కోటిక్ డ్రగ్ ఏసిపి పుష్ప కుమార్, ఇన్స్పెక్టర్ రామ్ నాయక్, గజ్వేల్ షీటీమ్ బృందం విద్యార్థి దశ చాలా కీలకం దీనిని సద్వినియోగం చేసుకున్న వారు బాగుపడతారు, దుర్వినియోగం చేసుకున్న వారు బాధపడతారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరము మరియు చట్ట ప్రకారం నేరం సరదాకు మోటార్ సైకిల్ నడిపి ప్రమాదాలకు గురికావద్దు ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడుకున్నారని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా ధరించాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ఒక రోడ్డు ప్రమాదం మానసికంగా శారీరకంగా ఆర్థికంగా మనిషిని కృంగదీస్తుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉండదని తెలిపారు. నార్కోటిక్ డ్రగ్ ఏసిపి పుష్ప కుమార్ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని, వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు, సరదా గురించి ప్రారంభించిన తర్వాత జీవితం దుర్భరమవుతుందని తెలిపారు, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా విక్రయించిన లేదా వాడుతున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మత్తు అనేది జీవితాన్ని నాశనం చేస్తుందని విద్యార్థి దశ చాలా కీలకమని తెలిపారు. సరదాలకు ఎంజాయ్ చేయడానికి పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాజప్ప కరస్పాండింగ్ విజయపాల్ రెడ్డి, మరియు ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య , కానిస్టేబుల్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.





# సంపాదకీయం

దురాచారాన్ని అంతం చేద్దాం !

నేటి ఆధునిక డిజిటల్ ప్రపంచంలో కూడా అనేక మూఢనమ్మకాలు, దురాచారాలు సమాజంలో కొనసాగుతూనే ఉన్నాయి. మాయలు, మంత్రాలు, తాయత్తులు నేటికీ మనలో భాగమై ఉన్నాయి. అదే విధంగా ప్రపంచంలోని కొన్ని దేశాల్లో నేటికీ బాలికలు, స్త్రీల జననేంద్రియాలను వైద్య విధానాలకు విరుద్ధంగా, బలవంతంగా, అనారోగ్యకర పద్దతుల్లో పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం లేదా గాయపరచడం అనే దురాచారం అమరులు కావడం సోచనీయంగా ఉన్నది. దీనినే శాస్త్రీయ భాషలో "బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ లేదా ఫీమేల్ జెనిటల్ మ్యటిలేషన్" అని పిలుస్తాం. ఇది ఒకలాంటి స్త్రీల జననేంద్రియాలకు చేసే సున్తీగా భావించాలి. ఇలాంటి ప్రమాదకర, అనారోగ్యకర, నిష్ప్రయోజన, నష్టదాయక అనాచారాన్ని కట్టడి చేయడానికి 2012లో ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం ప్రతి ఏట 06 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ వ్యతిరేక దినం (ఇంటర్నేషనల్ జే ఆఫ్ జీరో టాసరెన్స్ ఫర్ ఫీమేల్ జెనిటల్ మ్యుటిలేషన్)" పాటించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ వ్యతిరేక దినం – 2025 ఇతివృత్తంగా "చర్యల వేగాన్ని పెంచుదాం : బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార అంతానికి బలమైన సమైక్య ఉద్యమాలు" అనే అంశాన్ని తీసుకున్నారు. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూర్చకుండా కేవలం హానిని మాత్రమే కలిగిస్తున్న 'బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ' దురాచారం వల్ల తీవ్రమైన శారీరక నొప్పులు, రక్తస్రావం, శరీర కణజాలాల విధ్వంసం, ఇతర అవయవాల విధులకు నష్టం, ఇన్‌ఫెక్షన్లు పెరగడం, దీర్ఘకాల అనారోగ్యం, సంతానలేమి, శిశుజనన సమస్యలు, మానసిక ఒత్తిడి పెరగడం, శస్త్రచికిత్సలు పెరగడం, మూత్రం చూసినపుడు తీవ్రమైన మంట కలగడం లాంటి అనర్థాలు జరుగుతాయని తెలిస్తే ఆశ్చర్యకరంగా, అనాగరికంగా తోస్తున్నది. బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార పద్దతిలో బాలికల లేదా స్త్రీల క్లిటారిస్‌ను పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం, లాబియా మైనరా లేదా మేజరాలను తొలగించడం లేదా గాయపరచడం, వజీనల్ ద్వారాన్ని తగ్గించడాన్ని అశాస్త్రీయంగా, అనారోగ్యకరంగా, ఆక్షేపణీయంగా చేయడం కొనసాగుతున్నది. ఇలాంటి హానికరమైన విధానంలో ప్రిక్కింగ్, పీర్సింగ్, ఇన్‌సైజింగ్, స్క్రాపింగ్, లేదా కాలరైజింగ్ పద్ధతులను వాడుతూ జననేంద్రియాలను గాయపరచడం, పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించడం జరుగుతున్నది. బలవంతంగా అమలు చేస్తున్న హానికారక బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారంతో ప్రతి ఏట 4.4 మిలియన్ల బాలికలు లేదా స్త్రీలు (రోజుకు 12,000 మంది) బాధపడుతూ ఉన్నారు. ఇప్పటికే 200 మిలియన్ల కన్న అధికంగా బాలికలు, మహిళలు బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార బారిన పడ్డారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. దాదాపు 30 ఆఫ్రికన్ దేశాలు (ఏడాదికి 3 మిలియన్లు), మిడిల్ ఈస్ట్ దేశాలతో పాటు దాదాపు విశ్వవ్యాప్తంగా ఈ దురాచారం కొనసాగుతున్నది. గత దశాబ్ద కాలంగా బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారం క్రమంగా తగ్గుతున్నట్లు కూడా గమనించడం కొంత ఊరటను ఇస్తున్నది. దీని వల్ల బాలికల/మహిళల మానవ హక్కుల ఉల్లంఘన, అసమానతలు పెరగడం, విద్యకు దూరం కావడం, ఆర్థిక నష్టాలు, అనారోగ్యాలు కలుగుతున్నాయి. ఈ సామాజిక, లింగ ఆధార దురాచారాన్ని కట్టడి చేయడానికి అందరం సమైక్యమై, గళాలను విప్పుతూ, చర్యల వైపు అడుగులు వేస్తూ, సంపూర్ణ అవగాహన కల్పించడమే ఉత్తమ మార్గమని తెలుసుకోవాలి. ఆడ శిశువు నుంచి 15 ఏండ్ల బాలికలకు, కొన్ని సందర్భాల్లో మహిళలు కూడా జననేంద్రియ వికృతీకరణ ఆచారం వలయంలో చిక్కుతూ తీవ్రమైన బాధలను నిశ్శబ్దంగా అనుభవిస్తున్నారు. పెళ్లి కాని యువతులు, బాలికలు, మహిళలు జననేంద్రియ వికృతీకరణ దురాచారం విష వలలో చిక్కి తల్లడిల్లుతున్నారు. సామాజిక, సంస్కృతి, మత విశ్వాసాల చెరలో చిక్కిన బాలికలు, మహిళలు ఈ దురాచారం బారిన పడుతున్నారు. కొన్ని మతాల్లో పెళ్లికి ముందు వధువు జననేంద్రియ వికృతీకరణ తప్పనిసరి అని తెలిస్తే బాధ కలుగుతుంది. యువతులు లేదా మహిళల్లో లైంగిక కోరికలను నియంత్రణలో ఉంచడానికి కూడా ఈ దురాచారం కొనసాగుతున్నట్లు పేర్కొనబడింది. బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారాన్ని ఏ మత గ్రంథాలు ప్రస్తావించనప్పటికీ దానిని ఆధునిక యుగంలో కూడా కొనసాగించడం విచారకరం. మౌళిక మానవ హక్కుల హననం జరుగుతున్న వేళ కూడా బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచారంతో వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం, అతివను చులకనగా చూడడం, హింసించడం కొనసాగుతున్నది. ఈ దురాచారానికి చరమ గీతం పాడడానికి ప్రభుత్వాలు, పౌర సమాజం, స్వచ్ఛంధ సంస్థలు కలిసి అవగాహన కలిగించడానికి చొరవ చూపుతూ బాలికల, స్త్రీల జననేంద్రియ వికృతీకరణ దురాచార అంతానికి ప్రతినబూనాలి.

## ఉగాది పర్వదిన సందర్భంగానూతన సంవత్సర కుర్మ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

**తొలి అడుగు, చిన్న కోడూరు, మార్చి 29 :** ఉగాది తెలుగు నూతన సంవత్సర పర్వదిన సందర్భంగా కురుమ సంఘము మండల అధ్యక్షులు అక్కి సంతోష్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా అక్కి సంతోష్ మాట్లాడుతూ మండలంలో ఉన్న కురుమలు విద్యావంతులు అన్ని రంగాలలో ముందుకు రావాలని మరియు మండల కుల నాయకులకు ఎన్ని సమస్యలు ఉన్న పారిష్కారానికి కృషి చేస్తానని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తిరుపతి కిష్టయ్య మొండయ్య ఎల్లయ్య తిరుపతి కొమురవెల్లి వెంకటి రవి సంపత్ నర్సింలు ఎల్లం రాహుల్ ముత్యం గ్రామ అధ్యక్షులు లచ్చయ్య బీరయ్య కనుకయ్య మహేష్ ప్రశాంత్ మల్లయ్య ప్రదీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 2 నుండి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పాదయాత్ర

**– గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

**– మండల కాంగ్రెస్ అధ్యక్షులు**



**తొలి అడుగు, చిన్నకోడూరు, మార్చి 29 :** రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్షంగా గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా ఆరు గ్యారంటీలు మరియు అభివృద్ధినీ ప్రజలకు వివరిస్తూ అబద్దాల తో ప్రభుత్వన్ని బాధానం చేస్తున్న ప్రతిపక్షాల కుట్రలను చేదించి నిజ నిజాలను ప్రజలకు వివరిస్తూ గ్రామ స్థాయిలో పార్టీనీ పటిష్టం చేయాలనే సంకల్పంతో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో ఏప్రిల్ 2 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గలలో, మండల కేంద్రాలలో, గ్రామ స్థాయిలో నిర్వహించే పాదయాత్ర గురుంచి లినియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీ కృష్ణ ఆధ్వర్యంలో చర్చించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 2వ తారీకు న మొదలయ్యే పాదయాత్ర లో ప్రతి కార్యకర్త నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ అనుభంద సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు లిఈ కార్యక్రమం లో మండల కోర్డినేటర్లు సాకి ఆనంద్, మొహమ్మద్ షాబోద్దీన్ ఉప అధ్యక్షులు సందబోయిన పర్షరం, %ంష% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, నాయకులు, నముండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ఎండాకాలం నీటి సమస్య ఉండకుండా చూసుకోవాలి

**– మిషన్ భగీరథ తో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందించిన ఘనత కేసిఆర్ ది – హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**తొలి అడుగు, హుజురాబాద్ మార్చి 29 :** ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 60 వార్డులకు, 107 గ్రామాలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలు కు ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని ఒకవైపు కాలేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టు కట్టి మరోవైపు మిషన్ కాకతీయతో తెలంగాణ రైతులకు నీళ్లు అందించిన ఘనత కెసిఆర్ దేనని, అలాగే తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో నిర్మించాలని మిషన్ భగీరథతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడని అన్నారు. 60 ఏళ్ల పాలనలో నీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణ ప్రజలకు కాలేశ్వరం కట్టి దేశంలోనే అత్యధిక వరి పండించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు. తెలంగాణ మొత్తాన్ని సస్యశ్యామలం చేసి రైతును రాజు చేసిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డీలు బాలరాజు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఈ పాల్గొన్నారు.

## జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం కుండలు వితరణ

తొలిఅడుగు, జనగామ, మార్చి 29 : రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్థానిక జనగామ 14వ వార్డ్ ప్రభుత్వ పాఠశాల %ఆ% అంగన్వాడి సెంటర్లో జీవన్ గ్రీన్ హెూప్ సొసైటి చైర్మన్ దూసరి దనలక్ష్మి శ్రీకాంత్ గారు చలివెంద్రం కుండలను ఇప్పించడం జరిగింది తదనంతరం స్కూల్ లో జరుగుతున్నవంటి ఉగాది ఉత్సవాల్లో పాల్గొనీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది - ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**- పేద ముస్లిం మైనార్టీ కుటుంబాలకు బియ్యం బ్యాగుల పంపిణీ**

తొలిఅడుగు, జనగామ, మార్చి 29 : పవిత్ర రంజాన్ మాసం లో 30 రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉండి జరుపుకునే అతిపెద్ద పండుగ రంజాన్ కావున ప్రతి ఒక కుటుంబంసుఖ సంతోషాల నడుమ ఈ రంజాన్ పండుగ జరుపుకోవాలని ఉద్దేశంతో హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా దాతల సహకారంతో జనగామ జిల్లా మారుమూల గ్రామాలలో నివసిస్తున్న మజీద్ ఇమామ్ లకు పేద ముస్లిం మైనార్టీ కుటుంబాలకు ప్రతి సంవత్సరం లాగే ఈరోజు బియ్యం బ్యాగులు లిపంపిణీచేయబడినది ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు మజీద్ ఇమామ్ లు తదితరులు పాల్గొన్నారు.





## యుగాది క్యాలెండర్ ను అనుసరించాలి





తొలిఅడుగు, జనగామ, మార్చి 29 : త్రైత సిద్ధాంత పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవసమితి జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా డీసీపీ రాజ మహేంద్ర నాయక్ కి,జనగామ సబ్ రిజిస్ట్రార్ కె. కరుణ కి త్రైత శకం 47 తెలుగు క్యాలెండర్ లు అందించడం జరిగింది.ఈ తెలుగు క్యాలెండర్ ను పరిశీలించి,వివరాలను అడిగి తెలుసుకుని చాలా బాగుందన్నారు. అనంతరం కొన్నే ఉపేందర్ మాట్లాడుతూ యుగాది కాలమానిని అందరూ అనుసరించాలి.యుగాది నే కొత్త సంవత్సరంగా సంబరాలు జరుపుకోవాలని కోరారు.ప్రాశ్చాత్య సంస్కృతి కి అలవాటు పడి మన తెలుగు నూతన సంవత్సరాన్ని మార్చిపోతున్నామని...అలా కాకుండా చైత్ర మాసమే మన మొదటి నెల,జనవరి కాదని గ్రహించి త్రైత సిద్ధాంత పీఠం ప్రచురించిన యుగాది క్యాలెండర్ ను ప్రతి యొక్కరు ఇంటిలో పెట్టుకొని జ్ఞానం తెలుసుకోవాలని కోరారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది, మార్చి 29 : జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ స్థానిక ఇందిరాభవన్ లో శనివారం రోజున ఏర్పాటు చేసిన జైబాపు,జై భీమ్,జై సమ్మిదాన్ జిల్లా స్థాయి సన్నాక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రివర్యులు,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ రియాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ..భారత రాజ్యంగాన్నీ రక్షించాలని,అంబేద్కర్ కల్పించిన హక్కుల ను కాపాడాలనే ఉద్దేశ్యంతో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేపట్టడం జరిగిందని,సంవిధాన రక్షణ కోసం,హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని,జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామ గ్రామాన తీసుకెళ్ళాలని,భారత సంవిధాన రక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,భారత సంవిధాన రక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీలో కుల,మత భేదం లేకుండా ఎలాంటి వర్గాలు లేకుండా పార్టీని ముందుకు నడిపించాలని,జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనం, రాజ్యాంగం ఆవశ్యకతలను ప్రజలకు వివరించండమే ముఖ్య లక్ష్యం అని,రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఈ సందర్భంగా తెలిపారు.

## అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన పూజితను అభినందించిన ఎమ్మెల్యే

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది, మార్చి 29 : ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి పూజిత పవర్ లిఫ్టింగ్ 76 కేజీల విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో ఎంపికైన సందర్భంగా పూజితను ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పరంగా ఎటువంటి అవసరం ఉన్న సహాయ సహకారాలు అందిస్తామని ఈ సంధర్భంగా తెలిపారు.



## సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు మార్గదర్శకం

**- ముందస్తు ఉగాది శుభాకాంక్షలు. నీలం సంపత్**



తొలిఅడుగు, వెల్గటూర్, మార్చి 29 : వెల్గటూర్ మండలం పాశిగామలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముందస్తు ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్ మాట్లాడుతూ

జీవితం కూడా ఉగాది పచ్చడి లాగా అనేక రకాల కష్ట సుఖాల సమ్మిళతం అని పేర్కొట్టు , భవిష్యత్ లో మంచి స్థాయిలకు చేరుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉగాది పచ్చడి, బూరెలు,స్వీట్స్ అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, శ్రీనివాస్, రజిత,గ్రామ పెద్దలు బొప్పు తిరుపతి, బార్పటి జనార్ధన్, గోపతీ నరేష్, నలిమెల సురేష్,శ్రీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు,మధ్యాహ భోజన నిర్వాహకురాలు రామాక్క తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులపై ప్రధాని ఫోటోను ముద్రించాలి.

- సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది:- మార్చి 29 : పెగడపెల్లి: తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమంలో భాగంగా జారీ చేసే కార్డులపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి ఫోటోను ముద్రించాలని భారత ఆహార భద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణి చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వం  యొక్క గొప్ప అని చెప్పుకోవడం సిగ్గుచేటని సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అన్నట్లుగా ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.. గత అయిదు సంవత్సరాలనుండి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కార్యక్రమం కింద తెలంగాణాలోని మూడు కోట్ల యాభై లక్షల మందికి ప్రతి నెల ఆరు కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. కాబట్టి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి ఫోటో సంభంధిత శాఖ మంత్రి ఫోటోతో పాటు ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి ఫోటో కూడా ముద్రించాలని మర్రిపెల్లి సత్యమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిలో తొంబై శాతం నిధులు కేంద్రానివేనని అభివృద్ధి పనులు జరిగిన చోట కేంద్ర ప్రభుత్వం వాటాను రాష్ట్ర ప్రభుత్వం వాటాను సూచించే బోర్డులను ఏర్పాటు చేసి పారదర్శకమైన పాలనను అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణను చిన్న చూపు చూస్తుందని అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని గ్రామాల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తుంటే అవి రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని ఎమ్మెల్యేలు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణం జరిగిన ప్రతి చోట ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఏపార్టీ అధికారంలో ఉన్న తెలంగాణాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటోతో పాటు ప్రధానమంత్రి ఫోటోను ఉంచాలని అన్నారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి బిజెపి మండల నాయకులు షేర్ అంజన్న, పెంట నరేందర్, కాశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో గంజాయి కలకలం





తొలిఅడుగు, మణుగూరు, మార్చి 29 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలో ఈరోజు హనుమాన్ టెంపుల్ క్రాస్ రోడ్ వద్ద మణుగూరు ఇంచార్జ్ ఎస్సై రాజ్ కుమార్ మరియు మణుగూరు సిబ్బంది అయినా పుల్లందాస్ సత్యనారాయణ రవీందర్ ప్రవీణ్ మణుగూరులో హనుమాన్ టెంపుల్ వద్ద వాహనాలు తనిఖీ చేయు క్రమంలో ఒక ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం పై అశ్వాపురం వైపు నుండి మణుగూరు వైపు వైపుగా నిషేధిత గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారు, నిందితుల నుండి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు ఇద్దరు సీలేరు వద్దనున్న నాగులూరు ప్రాంతం నుండి త్రిమూర్తులు అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లో స్టూడెంట్ కు మరియు ఇతర వ్యక్తులకు అమ్ముదామని బైక్ మీద వయా భద్రాచలం మణుగూరు, వరంగల్ మీదుగా వెళుతుండగా ఈరోజు పట్టుకోవడం జరిగింది. నిందితుల వివరాలు భీమిశెట్టి మహేష్ సూర్యాపేట, షేక్ ఉమర్, ఘట్కేసర్ హైదరాబాద్, త్రిమూర్తులు నాగలూరు , సీలేరు (ప్రస్తుతం పరార్ లో ఉన్నాడు) .

పట్టుకున్న గంజాయి విలువ సుమారు లక్ష రూపాయలు. పై ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి సిఐ సతీష్ కుమార్ ఇద్దరిని రిమాండ్ కు పంపడం జరిగింది.

# కీలక రంగాల మందగమనం




తొలిఅడుగు,: దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం స్పష్టమవుతోంది. అత్యంత కీలకమైన ఎనిమిది మౌలిక వసతుల రంగాల ఉత్పత్తి పడకేసింది. 2025 ఫిబ్రవరిలో మౌలిక వసతుల రంగాలు ఉత్పత్తి పెరుగుదల ఏకంగా 2.9 శాతానికి పరిమితమయ్యింది. ఇది ఐదు నెలల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. గతేడాది సెప్టెంబర్‌లో అత్యల్పంగా 2.4 శాతం వృద్ధి చోటు చేసుకుంది. 2024 ఇదే ఫిబ్రవరిలో 7.1 శాతం వృద్ధి నమోదయ్యింది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన ఫిబ్రవరి మాసంలో బొగ్గు (1.7 శాతం), రిఫైనరీ ఉత్పత్తులు (0.8 శాతం), ఉక్కు (5.6 శాతం), విద్యుత్ (2.8 శాతం) వంటి రంగాల్లో ఉత్పత్తి క్షీణించింది. మరోవైపు ఎరువులు, సిమెంట్ రంగాలు వరుసగా 10.2 శాతం, 10.5 శాతం చొప్పున వృద్ధితో మెరుగైన పనితీరును కనరబ్చాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో కీలక రంగాల ఉత్పత్తి 4.4 శాతానికి పరిమితమయ్యింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 7.8 శాతం రికార్డ్ వృద్ధి చోటు చేసుకుంది. ఈ ఎనిమిది రంగాలు మొత్తం దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో 40.27 శాతం వాటాను కలిగి ఉన్నాయి. అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజల ఆదాయాలు తగ్గడం తదితర పరిణామాలు వస్తు డిమాండ్‌ను దెబ్బతీస్తున్నాయి. దీంతో కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ఈ ప్రభావం కీలక మౌలిక వసతుల రంగాల ఉత్పత్తిపై ప్రభావం చూపుతుతున్నాయని తెలుస్తోంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పరిశ్రమలు, ఉపాధి మరింత దెబ్బతినె అవకాశాలున్నాయి.

## ఇందులో ఎలాంటి మార్పు లేదు..
## ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ!



తొలిఅడుగు, కేంద్ర ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలు పోస్టాఫీసు పథకాలు, కొన్ని పథకాలు వాణిజ్య బ్యాంకులలో కూడా అందుబాటులో ఉన్నాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్, పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ, కిసాన్ వికాస్ పత్ర మొదలైన పథకాలు జాబితాలో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం రాబోయే త్రైమాసికానికి వివిధ చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లను ప్రకటించింది. 2025 ఏప్రిల్ నుండి జూన్ వరకు ఉన్న త్రైమాసికానికి పీపీఎఫ్, పోస్ట్ ఆఫీస్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ సహా వివిధ చిన్న పొదుపు పథకాలకు మునుపటి వడ్డీ రేటును కొనసాగించాలని నిర్ణయించింది. వరుసగా ఐదు త్రైమాసికాలుగా వడ్డీ రేటులో మార్పు జరగలేదు. ఏప్రిల్ 1, 2024 నుండి జూన్ 30, 2025 తో ముగిసే ఈ సంవత్సరం మొదటి త్రైమాసికానికి వివిధ చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు లేదు. 2024-25 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో ఉన్న రేట్లే కొనసాగుతాయరి ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలు పోస్టాఫీసు పథకాలు, కొన్ని పథకాలు వాణిజ్య బ్యాంకులలో కూడా అందుబాటులో ఉన్నాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్, పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ, కిసాన్ వికాస్ పత్ర మొదలైన పథకాలు జాబితాలో ఉన్నాయి. సుకన్య సమృద్ధి యోజన అత్యధిక వడ్డీ రేటును కలిగి ఉంది. వివిధ చిన్న పొదుపు పథకాల వివరాలు, వాటి తాజా వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి.  పోస్టాఫీసులో తెరిచిన పొదుపు ఖాతాలో ఉన్న డబ్బుపై వచ్చే వడ్డీని సేవింగ్స్ డిపాజిట్ రేటు అంటారు. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ అనేది ఐదు సంవత్సరాలలో మెచ్యూరిటీ చెందే ఏకమొత్తం పెట్టుబడి పథకం. పెట్టుబడిదారులు కోరుకుంటే ఈ కాలాన్ని మూడు సంవత్సరాలు పొడిగించే అవకాశం ఉంది.  కిసాన్ వికాస్ పత్ర కూడా ఏకమొత్తం పెట్టుబడి, 124 నెలల పరిపక్వత వ్యవధిని కలిగి ఉంటుంది. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకాలు దీర్ఘకాలిక పెట్టుబడిని ప్రోత్సహిస్తాయి. సంవత్సరానికి గరిష్టంగా లక్షన్నర రూపాయల వరకు పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఉంది. సుకన్య సమృద్ధి ఖాతాను ఆడపిల్ల పేరు మీద తెరవవచ్చు. అలాగే పీపీఎఫ్ ఖాతాను ఎవరైనా తెరవవచ్చు.

# గోల్డ్ మరో ఆల్‌టైం రికార్డు



తొలిఅడుగు, పసిడి ధరలు సరికొత్త జీవితకాల రికార్డు గరిష్టానికి ఎగబాకాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం 10 గ్రాముల ధర శుక్రవారం రూ.1,100 పెరిగి రూ.92,150కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛత లోహం కూడా అదే స్థాయిలో పెరిగి రూ.91,700కి చేరుకుంది. గోల్డ్ రేట్లు పెరగడం వరుసగా ఇది మూడో రోజు. కిలో వెండి సైతం రూ.1,300 పెరుగుదలతో రూ.1,03,000 ధర పలికింది. అంతర్జాతీయంగా వీటి ధరలు పెరగడం ఇందుకు ప్రధాన కారణం. ఇంటర్నేషనల్ స్పాట్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ 3,086.08 డాలర్లకు చేరగా.. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్టు రేటు సరికొత్త రికార్డు గరిష్ఠం 3,124.40 డాలర్లకు ఎగబాకింది. స్పాట్ సిల్వర్ 34.42 డాలర్లకు పెరగగా.. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్ కాంట్రాక్టు రేటు 35.33 డాలర్లకు చేరింది. 2024-25లో గోల్డ్ 35 శాతం అప్: ఈ ఆర్థిక సంవత్సరం తొలి రోజున (2024 ఏప్రిల్ 1) రూ.68,420 పలికిన 10 గ్రాముల బంగారం.. గడిచిన ఏడాది కాలం లో రూ.23,730 (35 శాతం) పెరిగింది. ఫెడ్ రేట్ల తగ్గింపు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతోపాటు తాజాగా ట్రంప్ సుంకాలు గోల్డ్ ర్యాలీకి కారణమయ్యాయి. ట్రంప్ సుంకాలతో మున్ముందు ఆర్థిక అనిశ్చితులు మరింత తీవ్రతరమయ్యే అవకాశాలున్నాయి. ఇందుకుతోడు, అమెరికా మళ్లీ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవచ్చన్న అంచనాలూ ఉన్నాయి.

# మరీ అలా అనేశాడేంటి భయ్యా..?

తొలిఅడుగు, ఆర్సీబీ తమ సొంత స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. ధోని చివరిలో బ్యాటింగ్‌కు రావడంపై విమర్శలు వస్తున్నాయి. సెహ్వాగ్ ధోనిని ట్రోల్ చేశాడు. అశ్విన్‌కు ముందు ధోని బ్యాటింగ్‌కు రాకపోవడంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ, పటిష్టమైన చెన్నై సూపర్ కింగ్స్‌ను వాళ్ల సొంత గ్రౌండ్‌లో ఓడించిన తర్వాత ఆర్సీబీపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఎప్పుడో ఐపీఎల్ ప్రారంభ ఏడాదిలో సీఎస్‌కేను చెపాక్‌లో ఓడించిన ఆర్సీబీ.. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత చెపాక్‌లో సీఎస్‌కేపై విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో చివర్లో వచ్చి బ్యాటింగ్ చేసిన ధోనిపై విమర్శలు వస్తున్నాయి. టీమిండియా మాజీ క్రికెటర్, డాషింగ్ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్ సైతం ధోనిని దారుణంగా ట్రోల్ చేశాడు. “చాలా త్వరగా బ్యాటింగ్‌కు వచ్చాడు” అంటూ ధోనిపై సెటైర్ వేశాడు.బ్యాటింగ్ చేసే ఎబిలిటీ ఉన్న ధోని.. మరీ 7 వికెట్లు కోల్పోయిన తర్వాత 9వ స్థానంలో బ్యాటింగ్‌కు రావడం ఎవరికీ అంత బాగా అనిపించలేదు. ఇదే విషయాన్ని సెహ్వాగ్ ప్రస్తావిస్తూ.. కాస్త వ్యంగ్యంగా సహజంగా చివరి రెండు ఓవర్లలో బ్యాటింగ్‌కు వచ్చే ధోని, ఈ సారి కాస్త ముందుగానే బ్యాటింగ్‌కు వచ్చాడుగా అంటూ పేర్కొన్నాడు. మరీ దారుణంగా రవిచంద్రన్ అశ్విన్ తర్వాత ధోని బ్యాటింగ్‌కి రావడం సీఎస్‌కే ఫ్యాన్స్‌కు కూడా రుచించలేదు. అశ్విన్ బ్యాటింగ్‌కి వచ్చే సమాచానికి సీఎస్‌కేకే ఓవర్‌కు దాదాపు 19 పరుగులు అవసరం. అంత క్లిష్ట పరిస్థితుల్లో తాను బ్యాటింగ్‌కు రాకుండా అశ్విన్‌ను పంపడం ఏంటని అంతా షాక్ అయ్యారు. అయితే శరీరం అంతగా సహకరించకున్నా.. కేవలం అభిమానుల కోసమే ఐపీఎల్ ఆడుతున్న ధోని.. గత సీజన్ నుంచి చివరి ఓవర్లలోనే బ్యాటింగ్‌కు వస్తున్న విషయం తెలిసిందే. ఆర్సీబీతో జరిగిన నిన్నటి మ్యాచ్‌లో ధోని 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చినా.. చివరి ఓవర్లలో భారీ షాట్లతో సీఎస్‌కే అభిమానులను సంతోష పెట్టాడు. మ్యాచ్ ఓడిపోయినా.. ధోని బ్యాట్ నుంచి సూపర్ షాట్ వచ్చాయి.. చాల్లే అంటూ సీఎస్‌కే ఫ్యాన్స్ ఓటమి బాధను దిగమింగుకున్నారు. మరి వచ్చే మ్యాచ్‌ల్లోనైనా ధోని ముందుగా బ్యాటింగ్‌కు వస్తాడో లేదో చూడాలి.



## జర్నలిస్టుపై ఫ్లెమింగ్ ఫైర్.. జూఖ ఆటపై మాస్ కౌంటర్!



తొలిఅడుగు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమిని చవిచూసిన తర్వాత, జూఖ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ఒక జర్నలిస్ట్‌పై తీవ్రంగా స్పందించాడు. ఈ మ్యాచులో జూఖ 50 పరుగుల తేడాతో ఓడిపోయింది, 2008 తర్వాత చెపాక్ మైదానంలో =జదీ సాధించిన తొలి విజయం ఇది. ఈ ఓటమితో జూఖ కి ఈ సీజన్‌లో ఇది తొలి పరాజయం. మొదటి మ్యాచ్‌లో, మీరు దాదాపు 20 ఓవర్లలో 156 పరుగులు ఛేదించారు. ఈరోజు 146 పరుగులు మాత్రమే చేశారు. ఇది మీ క్రికెట్ ఆడే విధానం అని నాకు తెలుసు, కానీ ఇది కొంతవరకు పాతబడిపోయిందని మీరు అనుకుంటున్నారా? అని ఒక జర్నలిస్టు ప్రశ్నించాడు. దీనికి బదులుగా ఫ్లెమింగ్ మీరు నా ఆట తీరు గురించి ఏమి చెప్పాలని చూస్తున్నారు? మాకు ఫైర్ పవర్ లేనట్టుగా మీరు మాట్లాడుతున్నారు. కానీ మాకు అన్ని రకాల ఫైర్ పవర్ ఉంది. మీ ప్రశ్నకు నాకు అర్థం కావడం లేదు. క్రికెట్‌లో గెలుపోటములు సహజం. మనం మొదటి బంతి నుంచే దూకుడు ఆట ఆడకపోవడం వల్ల కొంత అదృష్టం మన దారిలోకి రాలేదని మాత్రమే చెప్పగలను. కానీ మేము క్రికెట్ యొక్క సానుకూల బ్రాండ్‌ను ఆడుతున్నాం. మమ్మల్ని తక్కువ అంచనా వేయకండి! అని వార్నింగ్ ఇచ్చాడు. దీనికి జర్నలిస్టు నేను నిన్ను తక్కువ అంచనా వేయడం లేదు అని చెప్పుకొచ్చినా, నువ్వు ఒక విధంగా అదే చేసావు. ఇది ఒక తెలివితక్కువ ప్రశ్న అని ఫ్లెమింగ్ మండిపడ్డారు. ఈ మాటల యుద్ధంతో విలేకరుల సమావేశం హాట్ టాపిక్‌గా మారింది. ఫ్లెమింగ్ జూఖ శైలి పాతదైపోయిందనే విమర్శను తిప్పికొట్టాడు. %జూఖ% చెపాక్ మైదానంలో హోమ్ అడ్వాంటేజ్ ఉందని చాలా మంది భావిస్తారు, కానీ ఫ్లెమింగ్ దాన్ని పూర్తిగా ఖండించాడు. చెపాక్ మైదానంలో హోమ్ అడ్వాంటేజ్ ఉండదని మేము చాలా సంవత్సరాలుగా చెబుతున్నాం. మేము రెండుసార్లు ఇతర మైదానాల్లో గెలిచాం, కానీ ఇక్కడ తగిన విధంగా ప్రదర్శించలేకపోతున్నాం. గత రెండు సంవత్సరాలుగా మేము వికెట్లను అర్థం చేసుకోలేకపోతున్నాం. ఇది పాత చెపాక్ కాదు. ఇక్కడ నలుగురు స్పిన్నర్లను ఆడించలేం. ప్రతి మ్యాచ్‌లో పిచ్ స్వభావం మారుతూ ఉంది, అందుకే మేము గెలవడానికి కొంత కష్టపడుతున్నాం. అని అన్నారు.

## సన్‌రైజర్స్ బౌలింగ్ గాడిలో పడాల్సిందే!

తొలిఅడుగు, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోనే అత్యంత విధ్వంసక బ్యాటింగ్ లైనప్ కలిగిన జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ గుర్తింపు తెచ్చుకుంది. కిందటి సీజన్‌లో హైదరాబాద్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి పోయారు. ఈ క్రమంలో ఎన్నో రికార్డులను తిరిగరాశారు. తాజాగా ఈ సీజన్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లోనే హైదరాబాద్ బ్యాటర్లు దూకుడైన బ్యాటింగ్‌తో పెను ప్రకంపనలు సృష్టించారు. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ తదితరులు విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగి పోయారు. వీరిని కట్టడి చేయడంలో రాజస్థాన్ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన పోరులోనూ హైదరాబాద్ భారీ స్కోరే సాధించింది. గత మ్యాచ్‌తో పోల్చితే ఈసారి బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పోయారు. అయినా హైదరాబాద్ ప్రత్యర్థి ముందు 193 పరుగుల క్లిష్టమైన లక్షంను విధించడంలో సఫలమైంది.రెండు మ్యాచుల్లో సన్‌రైజర్స్ భారీ స్కోరును సాధించినా బౌలర్లు మాత్రం ఆ లక్ష్యాన్ని కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. తొలి మ్యాచ్‌లో 287 పరుగులు సాధించినా ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి తేవడంలో సన్‌రైజర్స్ బౌలర్లు విఫలమయ్యారు. పాట్ కమిన్స్, షమి, హర్షల్ పటేల్, ఆడమ్ జంపా వంటి ప్రపంచ స్థాయి బౌలర్లు ఉన్నా తొలి మ్యాచ్‌లో బౌలింగ్‌లో ఇబ్బందులు తప్పలేదు. రాజస్థాన్ బ్యాటర్లను కట్టడి చేసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. తాజాగా లక్నోతో జరిగిన మ్యాచ్‌లోనూ బౌలింగ్ వైఫల్యం జట్టును వెంటాడింది. నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్‌లపై సన్‌రైజర్స్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేక పోయారు. పూరన్, మార్ష్‌లు విధ్వంసక బ్యాటింగ్‌తో పరుగుల వరద పారించారు. పూరన్ అయితే ఆకాశమే హద్దుగా చెలరేగి పోయాడు. 26 బంతుల్లోనే 70 పరుగులు సాధించాడు. దీన్ని బట్టి అతని బ్యాటింగ్ ఏ స్థాయిలో సాగిందో ఊహించు కోవచ్చు.

